


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 28 ఏప్రిల్ 2025 : పేజీలు 8



## మా హక్కుల కోసం ప్రశ్నిస్తే
# అరెస్టు చేస్తారా..?



**కడప, మేజర్‌న్యూస్ :**
ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి బిసిలకు రక్షణ చట్టం కల్పిస్తానని మేనిఫెస్టోలో చేర్చింది బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని, ఓబిసి కుల జన గణన వెంటనే చేపట్టాలని, 33% మహిళా రిజర్వేషన్లు బీసీ మహిళలు వాటి తేల్చాలని ఈరోజు విజయవాడలో శాంతియుతంగా మహార్యాలీ కార్యక్రమం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావుని అత్యంత దుర్మార్గంగా అరెస్టు చేయటం హేయమైన చర్య అని బీసీ యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ ఖండించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తుంటే ఆంధ్రప్రదేశ్లో బీసీలకు పరిస్థితి ఏంటి అని ఆయన ప్రశ్నించారు తక్షణమే కూటమి ప్రభుత్వం బీసీల జనాభా సంఖ్యలు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## పేదింట ఉడకని
# కందిపప్పు



- ఆరు నెలలుగా రేషన్ షాపుల్లో కందిపప్పు కోత
- ప్రభుత్వ తీరుపై కార్డు దారులు తీవ్ర అసంతృప్తి
- బహిరంగ మార్కెట్ లో మండుతున్న ధరలు
- కిలో రూ. 180 పైనే..
- కొనుగోలు చేయలేక పేదల ఇక్కట్లు

**ఖాజీపేట - మేజర్‌న్యూస్**
జిల్లా వ్యాప్తంగా పౌరసరఫరాల గోదాముల నుంచి కందిపప్పు, గోధుమపిండి, రేషన్ డీలర్లకు రావడం లేదు. కేవలం బియ్యం, చక్కెర వచ్చాయి. రేషన్ సరుకుల కుదింపుతో పేదలు ఇక్కట్లు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో కంది పప్పు కిలో రూ.175 నుంచి రూ.180 వరకు ధర పలుకుతోంది. ప్రభుత్వం తెల్లకార్డు దారులకు ప్రతి నెల కందిపప్పు కూడా రాయితీపై అందించేది. కిలో రూ.67కే పేద మధ్యతరగతి ప్రజలకు పంపిణీ జరిగేది. గత వైసీపీ ప్రభుత్వం కిందా మీద పడుతూ రాయితీ కందిపప్పును కొనసాగించింది. వాస్తవానికి గత ..మిగతా 2పేజీలో

రేషన్ కార్డు దారులకు వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాయితీ కందిపప్పు సరఫరాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించింది. దీంతో పేద మధ్యతరగతి ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. అయితే.. కందిపప్పు పంపిణీ కేవలం రెండు నెలలకే పరిమితమైంది. ప్రస్తుతం కందిపప్పు సరఫరా నిలిపివేశారు. ఇక, గోధుమ పిండి.. జొన్నలు.. రాగి.. సరఫరా కూడా ఆగిపోయింది. కేవలం బియ్యం, చక్కెర మాత్రమే కార్డుదారులకు పంపిణీ జరుగుతోంది. సరుకులు కోత విధించడంపై కార్డుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో కిలో రూ.180 చెల్లించి కొనుగోలు చేయలేక పేదలు పప్పన్నంకు దూరమవుతున్నారు.

## శంకుస్థాపన మహోత్సవం.. ముఖ్య అతిథులుగా నారా లోకేష్
.. వార్త 2 పేజీలో

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య
.. వార్తలు లోపలి పేజీలో

## పుష్ప అలంకరణలో అమ్మవారు
..వార్త 4వ పేజీలో

## సౌకర్యాల క్రాంతి లేని...
# శాంతి నగర్



వార్త 6పేజీలో

## స్వామివారి వాహన సేవల్లో..
# తరించిన భక్తులు

### కలశ ఆరాధన హోమం

**వల్లూరు, మేజర్‌న్యూస్ :**
బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుష్పగిరిలో ఆదివారం నిర్వహించిన స్వామివారి వాహన సేవల్లో భక్తులు తరించారు స్వామివార్లకు ప్రత్యేక అలంకరణ గణపతిపూజ విశ్వక సేన పుణ్యాహ వాచనం కలిశారాధన యాగశాల పూజహోమాలు ఘనంగా నిర్వహించారు శ్రీ కామాక్షి సమేత వైద్యనాథేశ్వర స్వామి సింహ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు రాత్రి హంస వాహనంపై శ్రీ చెన్నకేశవ స్వామి విహారించారు వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి స్వామి వారి వాహన సేవలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తరిస్తున్నారు.



# పేదింట ఉడకని కందిపప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కార్డుదారులకు ఎండియూ వాహనాల ద్వారా ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేసింది. అయితే రేషన్ పంపిణీలో భారీగానే అక్రమాలు జరిగాయని ఆరోపణలు లేకపోలేదు. ఎండియూ వాహనాల నిర్వాహకులే రేషన్ బియ్యాన్ని, సబ్సిడీ కందిపప్పును బ్లాక్ మార్కెట్ కు తరలించే వారినే విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ ప్రక్షాళన చేస్తారని, డీలర్ వద్దే పాత పద్ధతి ప్రకారం రేషన్ తీసుకోవలసి ఉంటుందని ఊహాగానాలు సాగాయి. దీంతో కార్డుదారులు ఆనందం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రేషన్ సరుకులు సక్రమంగా అందుతాయని భావించారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డాక రెండు నెలలు మాత్రమే సబ్సిడీ కందిపప్పు ఇతర సరుకులను పంపిణీ చేసింది. గత రెండు నెలలుగా సరుకుల పంపిణీలో కోత విధించింది. ప్రైవేట్ మార్కెట్లో ధర పెరగడంతో ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసే కందిపప్పు కోసం పేద మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కానీ రెండు నెలలుగా కార్డు దారులకు బియ్యం.. పంచదార పంపిణీతో సరిపెడుతున్నారు. కందిపప్పు అడిగితే పంపిణీ దారులు స్టాక్ లేదని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచే జిల్లాకు సరఫరా లేదని తెలుస్తోంది. కడప జిల్లాలో తెల్ల రంగు, అన్న యోజన కింద 5,86,352 కార్డులు ఉన్నాయి. వీటి ద్వారా 17,62,579 మంది లబ్ధి పొందుతున్నారు. వీటికి 8361.821 టన్నుల బియ్యం, 164. 823 టన్నుల చక్కెరను ప్రభుత్వం కేటాయించింది. జిల్లాలో రేషన్ దుకాణాల్లో కందిపప్పు ఊసే లేకుండా పోయింది.

**కూటమి ప్రభుత్వంలో మూన్నాళ్ళ ముచ్చటే ..**

కందిపప్పు కోతతో పేదలు ఇక్కట్లు పడుతున్నారు. ప్రజలు రాయితీపై పంపిణీ చేయాలని కోరుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదని కార్డుదారులు విమర్శిస్తున్నారు. కందిపప్పుతో పాటు నిత్యావసర సరుకుల ధరలు



పెరగడంతో పేదలపై ఆర్థిక భారం పడుతుండటంతో వారు ఆవేదన చెందుతున్నారు. గతంలో మాదిరిగా బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు, పామాయిల్, గోదుమ పిండి, రాగులు, శనగలు అందుతాయని నిరుపేదలు ఆశపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి దశగా కొన్ని ప్రయత్నాలు చేసినా అది మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. కంది పప్పు, రాగులు, జొన్నల నిల్వలు లేకపోవడంతో వాటి సరఫరాలో ఆటంకాలు తలెత్తుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. సరుకుల రవాణాలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి, వెంటనే కుదిపప్పు, రాగులు, జొన్నలు, గోదుమ పిండి వంటి సరుకులు పంపిణీ చేయాల్సిన అవసరం ఉంది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా కందిపప్పు సరఫరా లేకపోవడంతో ప్రభుత్వం స్పందించింది. కంది కొనుగోలుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఆ ప్రయత్నాలు ఎంతమేంకు వచ్చాయి అనే విషయం తెలియటం లేదు. ఏది ఏమైనప్పటికీ పేద్దింట కందిపప్ప ఉడకటం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రేషన్ కార్డుదారులకు రాయితీ కందిపప్పు సరఫరా చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## రజక కాలనీలో వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని రింగ్ రోడ్డు సమీపాన ఉన్న నాయక్ బిల్డింగ్స్ ఎదురుగా రజక కాలనీలో ఆదివారం వైయస్ అభిషేక్ రెడ్డి 38వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా వైయస్ అభిషేక్ రెడ్డి ఆత్మ శాంతి చేకూరేలా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాక్టర్ వైయస్ సౌఖ్య రెడ్డి, వైఎస్ అభినవరెడ్డి, అక్షర, మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మున్సిపల్ చైర్మన్ వల్లపు వరప్రసాద్, పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కోడి రమణ హాజరయ్యారు. అనంతరం వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాలనీలో ఉన్న పేద మహిళల అందరికీ డాక్టర్ నాగేందర్ రెడ్డి మహమ్మద్ రఫీ చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేకు కట్ చేసి వైయస్ అభిషేక్ రెడ్డి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కనక బాల అశ్విత రెడ్డి రసూల్ సాబ్ నూరుల్లా శివ కుల అయ్యప్ప కొండయ్య సురేందర్ రెడ్డి రజిక వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొనడం జరిగినది.

## వేల్పుల రాము ఆధ్వర్యంలో దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి 37 వ జన్మదిన వేడుకలు

### అభిషేక్ స్మారకార్థం వందమంది దివ్యాంగులకు వేల్పులరాము దుస్తులు వితరణ

**వేముల మేజర్‌న్యూస్:** ప్రజానాయకుడు సౌమ్యుడు, సహృదయుడు, ముఖ్యంగా ప్రజానాడి తెలిసిన వైద్యుడిగా, యువసేవాతత్పరుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, నియోజకవర్గ ప్రజలందరి ఆదరాభిమానాలు చూరగొన్న వైఎస్ అభిషేక్ రెడ్డి ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడిగా ఎదుగుతున్న తరుణంలో, దురదృష్టవశాత్తు, విధి అయనను మననుండి దూరంచేసినప్పటికీ, ఆయన జ్ఞాపకాలు, మధుర స్మృతులు, ఆయన చేపట్టిన ప్రజాసేవా కార్యక్రమాలు మన హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, జననాయకునికి మరణం లేదని, పులివెందుల ప్రజాబాహుల్యంలో ఆయన పేరు చిరంజీవిగా చిరకాలం నిలిచిపోతుందని వైఎస్ఆర్సీపీ మండల పరిశీలకులు లింగాల రామ లింగ రెడ్డి(వేల్పుల రాము),మాజీ జిల్లా గ్రంథాలయ ఛైర్పర్సన్ లింగాల ఉషారాణి అన్నారు.ఆదివారం ఉదయం వైఎస్ అభిషేక్ రెడ్డి 37వజన్మదిన వేడుకలు వేల్పుల గ్రామంలో నిర్వహించారు.వేముల మండల వ్యాప్తంగా దివ్యాంగులకు సేవాకార్యక్రమాలు చేపట్టడం తమఅదృష్టంగా భావిస్తున్నామని, ఆయన కుటుంబ సభ్యులు ప్రజాశీస్సులతో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు వేల్పులరాము, మాజీగ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగాల ఉషారాణి పేర్కొన్నారు.దివంగత వైఎస్ఆర్సిపి నేత వైయస్ అభిషేక్ రెడ్డి 37వ జయంతిని పురస్కరించుకుని లింగాల రామలింగారెడ్డి ఆధ్వర్యంలో వేల్పుల చర్చి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో ఆయన సతీమణి డాక్టర్ సౌఖ్యరెడ్డి, వారి పిల్లలు ఆకర్ష, అక్షర, అభిషేక్ సోదరుడు వైయస్ అభినయ్ రెడ్డి తదితరులు ఆయన చిత్రపటానికి పుష్పనీరాజనాలర్పించి, ఆయన పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని రెండునిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం వేముల మండలంలోని వందమంది అవయవాలులేని వికలాంగులకు వేల్పులరాము సమకూర్చిన దుస్తులను అభిషేక్ కుటుంబ సభ్యులచేతుల మీదుగా పంపిణీచేశారు. తదనంతరం దివ్యాంగులకు, కార్యకర్తలకు, గ్రామప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,ఎంపీటీసీ బాబ్ జాన్, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, వైయస్సార్సీపి దివ్యాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చాగలేటి భాస్కర్, నాయకులు ధనుంజయ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కందుల విద్యా సంస్థల కేజీపిజీసెట్-2కే25 కు విశేష స్పందన

### కే. ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగ మణి




**కడప, మేజర్‌న్యూస్ :** కందుల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో డిగ్రీ ఉత్తీర్ణులై పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయాలనే అశావహులకు ఈ 26.04.2025 వ తేదీన శనివారం కేజీపిజీసెట్-2కే25 నిర్వహించారు. ఉమ్మడి కడప మరియు చిత్తూరు జిల్లాల విద్యార్థిని, విద్యార్థులు హాజరు అయ్యారని కే. ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.నాగ మణి తెలిపారు. ఈ కేజీపిజీసెట్-2కే25ను ఏపీ ప్రభుత్వం నిర్వహించే ఐసెట్ తరహాలో ఉన్నత ప్రమాణాలతో నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని,విధ్యార్థులకు ఉచిత అడ్మిషన్ కల్పిస్తామన్నారు. ఈ పరీక్ష రాయడం పట్ల విద్యార్థులకు రాబోయే ఐ సెట్-2025 పరీక్ష పట్ల మంచి అవగాహనతో పాటు, అనుభవం కలుగుతుందని కేజీపిజీ సెట్2కె25 నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేజిపిజీసెట్ 2కె 25 నిర్వహించడం పట్ల కళాశాల యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల విశేష స్పందన సంధర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) గారు మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది వారి మార్గదర్శకాలను, సలహాలను తీసుకుని ఉన్నత రంగాలలో స్థిరపడాలని, క్రమ శిక్షణ, కృషి పట్టుదలతో ఉంటే ఏదైన సాధించవచ్చునని, పటిష్ట ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ ట్రెజరీ కందుల రాజేశ్వరీ, కే.ఎస్. ఆర్.ఎం మేనేజ్ మెంట్ స్టడీస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి నాగమణి, కెఎల్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రత్నమ్మ గారు, కె యస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ గారు, సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. నాగరాజు, కార్య నిర్వాహక సిబ్బంది, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


## పరిశుద్ధ పాప్ ప్రాన్సిస్ గారి ఆత్మకు నిత్యవిశ్రాంతి

### కలసపాడు విచారణ గురువు కొత్తపల్లి జోసెఫ్ మనోహర్ పిలుపు




**కలసపాడు మేజర్‌న్యూస్:** పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ దొర ఆత్మకు శాంతి చేకూరాలని నిత్యశాంతి సర్వేశ్వరుడు దయ చేయును గాక అని కలసపాడు విచారణ గురువు కొత్తపల్లి జోసెఫ్ మనోహర్ పిలుపునిచ్చారు ఆదివారం కలసపాడు లోని పునీత యోహాను గారి దేవాలయం ఆవరణంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుద్ధ పోప్ దొరగారి ఆత్మ శాంతికి దేవదేవుడు దయచేయును గాక అని విచారణ గురువు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపదేశలు విచారణ ప్రతినిధులు యువతీ యువకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## విద్యుత్తు తీగలు తెగిపడి పొలంగట్టున చెలరేగిన మంటలు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల గ్రామం లోని సుదర్శన్ రెడ్డి పొలం లోని విద్యుత్తు తీగలు. ఆదివారం సాయంత్రం వీచిన గాలికి విద్యుత్తు తీగలు తెగి పడి అరటి పొలం గట్టుకు నిప్పు అంటుకునీ ఫోల్ ఎత్తుత మంటలు ఎగసి పడ్డాయి. స్థానికులు రైతులు తక్షణం స్పందించి పొలంలో మందుకొట్టుకొనే పెట్రోల్ పంపు మెషిన్ తో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దీనితో పెద్ద ప్రమాదం తప్పింది. తర్వాత ఫైర్ ఇంజన్ వచ్చి గట్టు మొత్తాన్ని తడి చేసింది. మంటలు అదుపులోకి వచ్చాయి. స్థానిక రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

# తొండూరులో ఘనంగా దివంగత వైఎస్ అభిషేక్ రెడ్డి జన్మదినోత్సవం

## తొండూరు మండలంలోని దివ్యాంగులకు శశికాంత్ రెడ్డి నిత్యావసర సరుకుల వితరణ



**తొండూరు, మేజర్‌న్యూస్ :** దివంగత డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో అత్యధిక ప్రజాదరణగలనేతగా ఉన్నత స్థాయికి చేరుకుంటున్న తరుణంలో, దురదృష్టవశాత్తు ఆయనను కోల్పోవడం తొండూరు మండల వాసులకు తీరనిలోటని, అభిషేక్, వారి తండ్రి వైయస్ మదన్ మోహన్ రెడ్డి తదితరులు తొండూరు మండలప్రగతికి అహర్నిశలు శ్రమించారని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ, ఆయన ఆశయాలను నెరవేర్చడమే మనముందున్న తక్షణ కర్తవ్యమని, అదే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని, ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి 37వ జన్మదినోత్సవ సందర్భంగా, తొండూరు మండల కేంద్రంలోని గంగాదేవిపల్లె క్రాస్ రోడ్డులో లో శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంత్యోత్సవ సభలో దివంగత అభిషేక్ సతీమణి డాక్టర్ సౌఖ్యరెడ్డి, వైయస్ అభినవ్ రెడ్డి తదితరులు ఆయన జన్మదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అభిషేక్ చిత్రపటానికి పుష్పసమర్పణ చేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌఖ్య రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో తన భర్త మరణించిన కష్టకాలంలో పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు, అండదండలు, వారు ఇచ్చిన మనోస్థైర్యం, వైయస్ కుటుంబంపట్ల వారికి ఉన్న ఆప్యాయతానురాగాలు తమజీవితంలో మర్చిపోలేమని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ, ప్రజాసేవకు పునరుంకితమవుతామని పేర్కొన్నారు. అనంతరం అభిషేక్ ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాలపాటు మౌనంపాటించారు. తదనంతరం శశికాంత్ రెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులను తొండూరు మండలంలోని 80 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు మల్లేల రవి, సంతకోవూరు రామమునిరెడ్డి, సైదాపురం సురేష్ రెడ్డి, చెర్లోపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఇతరనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

## ఆర్‌పిఐ నేతలు అజయ్ ప్రసన్న, రమేష్ బాబు




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గాం లో అమాయక పర్యాటకుల పై ఉగ్రవా దుల దాడి హేయమైన చర్య అని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్ డి అజయ్ ప్రసన్న,ఆ పార్టీ ఏపి రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబులు తీవ్రంగా ఖండించారు.ఆ పార్టీ జాతీయ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి ఆదేశాల మేరకు ఆదివారం కడపలోని ఆ పార్టీ కార్యాలయంలో వారు మాట్లా డారు.ఇలాంటి సంఘటన దేశం లో ఎక్కడైనా జరుగవచ్చని గత జనవరి రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర నిఘా అధికారి అజిత్ దోవల్ చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. ప్రజలు సంచరించే ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం కట్టు దిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం తోనే ఈ దారుణా నికి ఒడిగట్టారని విమ ర్శించారు.దేశంలో కొన్ని అరాచక శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నాయని ధ్వజమెత్తారు.పాకిస్తాన్ ఉగ్రవాదుల బూచి చూపించి దేశం లోని ముస్లిం మైనార్టీ వర్గాలను అభద్రతా భావానికి గురి చేయ వద్దని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కోరుతోంద న్నారు.దే శంలో ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నప్పటికీ వాటిని పక్క దారి పట్టించేందుకు ఇలాంటి ఉగ్రవాద సమస్యను తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు లాంటి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ, మతో న్మాదులను రెచ్చగొట్టి, దేశంలో ఉద్రిక్తత వాతావరణం సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా శాంతి చర్చలు జరిపి దేశం అస్థిర పడకుండా చూడాల్సిన బాధ్యత, కేంద్ర ప్రభుత్వం పైఎంతైనా ఉందని అన్నారు.

# దేవర జ్యోతుల మహోత్సవ వేడుకలలో టీడీపీ నాయకులు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని కొరగుంట పల్లె గ్రామంలో జరిగిన దేవర జ్యోతుల మహోత్సవ వేడుకలలో పాల్గొన్న టీడీపీ నాయకులు తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వెంపల్లె మండల పరిశీలకుడు అజుజగుట్టు రఘునాథరెడ్డి, తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయభరత్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి పాల్గొన్నడం జరిగింది. ఈ సందర్భంగా కోరగుంటపల్లె ఎస్సీ నాయకులైన సూర్యనారాయణ, బీసీ గోపాల్ వారి గ్రామంలో మౌలిక సదుపాయాలు ,తదితర సమస్యల గురించి ప్రస్తావించారు వారు ప్రస్తావించిన సమస్యలను త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి పెన్షన్‌లు అందవా..



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** బక్కన్న గారి పల్లెకు చెందిన అఖిల అనే అమ్మాయి వేముల మండలం కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నది.అఖిల తల్లిదండ్రులు పుల్లాగుల గంగాదేవి పుల్లాగుల రామచంద్ర లు ఎస్సీ వర్గానికి చెందినవారు. వీరికి పూట గడవడమే కష్టంగా ఉంటుంది. తండ్రి వేంపల్లికి చెందిన తోటలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. అఖిలకు పెన్షన్ కు అప్లై చేసుకున్నామంటే సదరన్ వాళ్ళు 30% మాత్రమే సర్టిఫికెట్ జారి చేశారు. గత ప్రభుత్వం లో పెన్షన్ కోసం వేచి చూసిన ఆఫిస్ ల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ఉన్న పట్టించుకున్న పాపాన పోలేదు ఒక కన్ను పూర్తిగా లేకపోయినా కనీసం మానవత్వం తో నైన ఆ చిన్నారికి పెన్సన్ అందేలా చూడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.అన్ని ఉన్న వికాలంగా పెన్సన్స్ అందిస్తున్నారు కన్నులేని అఖిల కు ఇప్పటికైనా అందుతుందా చూద్దాం.

# మాజీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన దండే



**యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెక్రెటరీగా ఎన్నికైన యర్రగుంట్ల ప్రకాష్ నగర్ నివాసి అయిన దండే రవి ప్రకాష్ ఆదివారం జమ్మలమడుగు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మూలే సుధీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దండే మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర గ్రీవెన్సెల్ సెక్రటరీగా నియమించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి అవినాష్ రెడ్డికి జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డికి ఎల్లవేళలా వెన్నంటూ ఉంటూ మార్గదర్శకాలు చూపుతున్న మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నా మీద నమ్మకంతో ఈ పదవిని ఇచ్చారని కార్యకర్తలను మమేకం చేసుకుంటూ అందరిని కలుపుకొని వైఎస్ఆర్సిపి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా వైయస్సార్ సిపి డాక్టర్ అభిషేక రెడ్డి జయంతి వేడుకలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఇప్పట్ల సమీపాన ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం వైయస్సార్సీపి నాయకులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. వైయస్ అభిషేక్ రెడ్డి భార్య డాక్టర్ సౌఖ్య, వారి కుమార్తెలు, కలసి అభిషేక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి తమ్ముడు అభినయ రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైసీపీ నాయకులు కార్యకర్తలు వృద్ధాశ్రమంలో వృద్ధులకు కేకు పంపిణీ చేశారు. లీలావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు, అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాటి రమాదేవి,మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి, రైతు విభాగ అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, విద్య నంద రెడ్డి, నాగేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళ కనిపించడం లేదని వన్‌టౌన్‌లో కేసు నమోదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన మహిళ కనిపించడం లేదని వన్ టౌన్‌లో కేసు నమోదు అయినట్లు వన్ టౌన్ సిఐ రామ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విజయ నగరం వీధికి చెందిన గంగిశెట్టి పవన్ కుమార్ భార్య కొర్రపాటి మహేశ్వరి శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఇంటి నుండి వెళ్ళిపోయి కనబడుట లేదనే విషయమై ఆమె భర్త ఫిర్యాదు మేరకు ప్రొద్దటూరు 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనదని వివరించారు. ఇంటి నుండి వెళ్ళునపుడు నీలం రంగు టీ షర్ట్, బ్లాక్ కలర్ నైట్ ప్యాంట్ ధరించి వెళ్ళి నదని, ఆచూకి తెలిపిన వారు ఈ ప్రొద్దటూరు1 టౌన్ పోలీసు వారికి తెలి పాలని సూచించారు.

# 30న పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష


**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఈనెల 30వ తేదీన గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రవేశముల కొరకు పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ జింకా అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్ష లకు పట్టణంలోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజ పల్లవోలు, శ్రీ రాజరాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లింగాపురం,యోగివేమన ఇంజనీరింగ్ కాలేజ్ కొర్రపాడు రోడ్డు, మరియు కామిశెట్టి సుబ్బారావు డిగ్రీ కళాశాల కొర్రపాడు రోడ్డు సెంట్రల్ లలో పాలీసెట్ 2025 ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అందరూ తమకు కేటాయించబడిన పరీక్ష కేంద్రములకు 30 నిమిషములు ముందుగా చేరుకొని హాజరు కావాలని సూచించారు. పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షకు హాజరగు విద్యార్థులు హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు కార్డు అయిన ఆధార్ కార్డు రెండు ఫోటోలు ఒక బాల్ పెన్ బ్లూ లేదా బ్లాక్ కలర్ , హెచ్ బి పెన్సిల్స్, ఎరేజర్, షార్పనర్ లతో పరీక్షకు హాజరుకావాలని సూచించడం అయినది ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ క్యాలిక్యులేటర్, మొబైల్స్ పరీక్షా కేంద్రంలో అనుమతించబడవు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రమునకు 30 నిమిషములు ముందుగా చేరుకొని పాలిసెట్ 2025 విజయవంతం చేయాలని తెలిపారు.

# గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభము

**చాపాడు, మేజర్‌న్యూస్ :** మండల శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నేటి నుండి జూన్ 6 వరకు వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి జె.శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోకెన్ ఇంగ్లీషు, కథలు, పద్యాలు, పుస్తకాలు చదవడం, సంగీతం, పద్యాలు, పాటలు, లెక్కలు మరియు జనరల్ నాలెడ్జి విద్యార్థిని విద్యార్థులకు నేర్పడం జరుగుతుంది. ఈ వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జె.శివశంకర్ రెడ్డి కోరారు.

# పుష్ప అలంకరణలో అమ్మవారు

## ఆలయ చైర్మన్ తోట రవీంద్ర



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దచెప్పలిలో వెలసిన ఎల్లమ్మ తల్లి తిరునాల మహోత్సవం సందర్భంగా ఆదివారం అమ్మవారు పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు తిరుణాల సందర్భంగా వివిధ ప్రాంతాలను చూచిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి అలంకరణకు రామయ్య అమృతమ్మ జొన్నలగడ్డ రామచంద్రయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారం అందించారు. ఆలయ చైర్మన్ తోట రవీంద్ర ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారిని పుష్పాలంకరణను అలంకరించి భక్తులకు దర్శనాన్ని కొనసాగించారు అమ్మవారిని నాదస్వర వాయిద్య కళాకారుల నడుమ, కోలాట నృత్య కార్యక్రమాల నడుమ కనుల పండువగా ఊరేగించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. రాత్రి 8 గంటలకు నృత్య తరంగిణి శ్రావణ్ బృందం వారిచే కూచిపూడి భరతనాట్యం కార్యక్రమం నిర్వహించారు.

# నిబంధనలు పాటించని వాహన దారులపై కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ తిమోతి హెచ్చరిక



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని తెల్లపాడు క్రాస్ రోడ్‌లో ఆదివారం కలసపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్. తిమోతి ఆధ్వర్యంలో వాహన తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా యస్.ఐ. తిమోతి, మాట్లాడుతూ వాహనదారులు జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనములకు సంబంధిత పత్రాలు అడిగినప్పుడు చూపించాలి. త్రిబుల్ డ్రైవింగ్ మద్యం సేవించి వాహనం నడపడం లాంటి క్రియలు పాల్పడితే సహించేది లేదని ఆయన వాహన దారులను హెచ్చరించారు . వాహనాలకు సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు ఈ సందర్భంగా పోలీసు వారి నిబంధనలను పాటించకుండా హెల్మెట్ లేకపోయినా మైనర్ యువకులు వాహనాలు నడిపిన ప్రభుత్వ నిబంధనలను పాటించకపోయినా అతిక్రమించినట్లయితే వాహనాలను సీజ్ చేయడంజరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్‌లు శేట్టెం శ్రీను. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రవేట్ విద్యకు దరఖాస్తులు ఆహ్వానం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రైవేట్ పాఠశాలలలో ఒకటో తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అట్లూరు మండల ఎంఈఓ విలియం రాజు ఒక ప్రకటనలో తెలిపారు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు దారిద్య రేఖ కు దిగువన ఉన్న కుటుంబాలకు భూమిలేని వ్యవసాయ కూలీల పిల్లలకు, దివ్యాంగులు షెడ్యూల్ కులాల పిల్లలకు ప్రభుత్వం కేటాయించిందన్నారు ఒకటో తరగతి ప్రవేశానికి పిల్లలకు ఐదు సంవత్సరాలు పూర్తిగా నిండి ఉండాలన్నారు దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, జాబు కార్డ్, బర్త్ సర్టిఫికెట్లతో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని కోరారు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఆన్లైన్ లో వచ్చిన డేటా ఆధారంగా వచ్చే నెల 16వ తేదీ నుండి 20 తేది వరకు విద్యార్థుల ప్రవేశాల అర్హత ఆధారంగా లాటరీ ద్వారా మొదటి విడత సీట్లను కేటాయించడం జరుగుతుందన్నారు నేటి నుంచి మే 15వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు.

# పుష్పగిరిలో "గిరి ప్రదక్షణ" కొనసాగుతుంది


## ఆలయ ఈవో శ్రీనివాసులు

### నేటి దినపత్రిక సూర్య కథనంపై స్పందన



**వల్లూరు, మేజర్‌న్యూస్:** పుష్పగిరి గిరి ప్రదక్షణ ప్రతి మాసం నందు పౌర్ణమి రోజున యధావిధిగా కొనసాగించడమే కాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భోజన సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు ఆదివారం తెలిపారు పుష్పగిరి గిరి ప్రదక్షణ పై భక్తుల్లో అపోహలు దినపత్రికల్లో వాట్సాప్ గ్రూప్ లో వచ్చిన కథనాలపై ఆయన స్పందించారు నేటి దినపత్రిక సూర్య లో పుష్ప"గిరి ప్రదక్షణ"..వివాదం? అనే శీర్షిక శనివారం ప్రచురిత మైంది ఈ వార్త కథనంపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించారు. ఈ నేప థ్యంలో ఆలయ ఈవో మాట్లాడుతూ పుష్పగిరి పుణ్యక్షేత్రంలో గిరి ప్రదక్షణ యధావిధిగా కొనసాగుతుందని ఇందులో భక్తులు ధార్మిక సంఘాలు హిందూ బంధువులు ఎవరు అనుమానం పడాల్సిన అవసరం లేదన్నారు భక్తులందరూ గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు

# అగస్త్యేశ్వర స్వామికి భస్మార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఆలయ ఈ.ఓ కే.రామ చంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# మే 11 న జరిగే సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసిన 2000-2001 విద్యార్థులు



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక బాలాజీ హైస్కూల్ లో 2000 మరియు 2001 మధ్యలో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ పదవ తరగతి పూర్తయి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా మే 11వ తేదీన వారు చదివిన బాలాజీ హైస్కూలు లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ సిల్వర్ జూబ్లీ కార్యక్రమ ఏర్పాట్లపై తుది నిర్ణయం కొరకు ఆదివారం ఉదయం బాలాజీ హైస్కూలు లో కార్యక్రమ కమిటీ సభ్యులు హాజరై కరస్పాండెంట్ రవీంద్రనాథ్ రెడ్డి తో మాట్లాడి సిల్వర్ జూబ్లీ కార్యక్రమం పై తుది నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 2000 -2001 అకాడమీక్ సంవత్సరానికి పదవ తరగతి చదివిన విద్యార్థులం ఇన్ని సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన గురువులపై మరియు చదువుకున్న స్కూల్ మీద మమకారంతో మే 11వ తేదీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమం నిర్వహించదలచామని ఈ కార్యక్రమం లో పాల్గొనడానికి 2000-2001 సంవత్సరంలో పదవ తరగతి చదివిన 117 మంది విద్యార్థులలో దాదాపు 80 మంది కుటుంబ సమేతంగా రావడానికి సిద్ధంగా ఉన్నామని, అలాగే తమకు చదువు చెప్పిన గురువులను కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అలాగే మే 11 వ తేదీ ఆదివారం సిల్వర్ జూబ్లీ కార్యక్రమం ఉదయం 9 గంటలకు జ్యోతి ప్రజ్వలనతో మొదలై గురవులు మరియు విద్యార్థుల పరిచయం తదుపరి సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం గురువులకు ఆత్మీయ సన్మానం తర్వాత విందు భోజనం ఉంటుంది అని వారు తెలిపారు. కాబట్టి ఖచ్చితంగా 2000-2001 మధ్యలో పదవ తరగతి చదివిన విద్యార్థులు అందరూ పాల్గొనాలని కమిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు మరియు కరస్పాండెంట్ రవీంద్రనాథ్ రెడ్డి, హిందీ టీచర్ ఖాసిం మరియు క్లర్క్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన సుబ్బరామిరెడ్డి పర్యావరణ ప్రేమికుడు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్పందన సుబ్బరామిరెడ్డి పర్యావరణ ప్రేమికుడు అని స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభలో పాల్గొన్న వక్తలు కొనియాడారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ నందు స్పందన సుబ్బరామిరెడ్డి సంతాప సభను ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాపాడు మండలం నక్కలదిన్నె గ్రామంలో జన్మించిన శెట్టిపల్లె సుబ్బరామిరెడ్డి డిగ్రీ పూర్తి చేసిన అనంతరం ప్రొద్దుటూరు కు మారి స్పందన స్వచ్ఛంద సేవా సంస్థ ఏర్పాటు చేసి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి స్పందన సుబ్బరామిరెడ్డి గా ప్రసిద్ధి చెందారని వివరించారు. ముఖ్యంగా మైదుకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో ఆయన ఎన్నో చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రయాణీకులకు, బాటసారులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ప్రముఖ వైద్యురాలు ప్రమీల రంగారెడ్డి, జేవివి సభ్యురాలు ఉషా, ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ఐక్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.వి.సురేష్, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సాధు గోపాల కృష్ణ, జయ చంద్రారెడ్డి, నరాల రామారెడ్డి, వైద్యులు వై.వి. రామమునిరెడ్డి, సోమా లక్ష్మినారాయణ, వై.వి. స్వరూప్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ ఇ.వి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ కమాల్ బాష, త్రివిక్రమ్ రెడ్డి, రోటరీ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ బాల సూర్యారావు, అరబిందో కరస్పాండెంట్ కాశీప్రసాద్ రెడ్డి, స్పందన అధ్యక్షుడు రాంప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వంకదారి వీరభద్రయ్య, స్పందన సభ్యులు, శివోహం సభ్యులు, స్పందన సుబ్బరామిరెడ్డి మిత్రులు, హితులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమావేశం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** కడపజిల్లా పోరుమామిళ్లలో అసోసియేషన్ ఆఫ్ సెక్రటేరియట్ ఇంజనీర్స్ విభాగం వారి ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి ఇంజనీర్లకు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు యొక్క ప్రధాన సమస్యలు అయిన ప్రమోషనల్ ఛానల్, వివిధ ఇంజనీరింగ్ విభాగములలో విలీనం, క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి విపులముగా చర్చించారు. ఈ సమస్యల పరిష్కారమునకు క్షేత్రస్థాయి నుంచి ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముందుకు వచ్చి ఐకమత్యముగా వారి యొక్క సహాయ సహ కారములు అందించవలసినదిగా సంఘం నుంచి పిలుపునిచ్చారు. భవిష్యత్తు కాలంలో సంఘం పేరు మీద వెబ్సైట్‌ని ప్రారంభించి తద్వారా ఫిర్యాదుల సేకరణ, వివిధ ఉపయోగకరమైన కార్యకలాపాలు నిర్వహిస్తామని సంఘ పెద్దలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీకర రావు, జిల్లా ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ దామోదర్ ,జిల్లా వైస్ ప్రెసిడెంట్లు సుబ్బారెడ్డి, ఖలీల్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పిఏ వాహీద్‌ను ఉద్యోగం నుండి తొలగింపు

**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, వ్యక్తిగత సహాయకులు వాహిద్ ఉద్యోగాల పేరుతో మహిళను మోసం చేసి పెళ్లి చేసుకోవడంతోపాటు మరో ముగ్గురు అమ్మాయిలను ట్రాప్ చేశాడన్న బాధితుల నుండి ఆరోపణలు ఎదుర్కొంటున్న అతనిని ను తక్షణం ఉద్యోగం నుండి తొలగించినట్లు టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరడంతోపాటు, బాధితులకు చట్ట ప్రకారం న్యాయం తప్పకుండా జరుగుతుందని తెలిపారు.

# దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు

### గండి క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం



చక్రాయపేట: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం మాజీ ఇంచార్జ్ డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన వేడుకలు చక్రాయపేటలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గండి క్షేత్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందిన వైఎస్ అభిషేక్ రెడ్డిని స్మరించు కుంటూ ఆయన జ్ఞాపకార్థం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అభిమా నులు పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జడ్పీటిసి శివ ప్రసాద్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీ ఈశ్వర్ రెడ్డి, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, ఎంపీపీ మాధవి బాల కృష్ణ ,పార్టీ ఉపాధ్యక్షుడు రాం బాబు, మండల ఉపాధ్యక్షుడు గఫూర్,సర్పంచ్ లు గంగయ్య, శ్రీను, మల్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, శిద్దారెడ్డి పాల్గొన్నారు

# వైయస్ అభిషేక్ రెడ్డి లేని లోటు తీర్చలేనిది

### అభిషేక్ రెడ్డి జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల వైఎస్ఆర్సిపి మున్సిపల్ ఇంచార్జ మనోహర్ రెడ్డి మరియు నాయకుల ఆధ్వర్యంలో వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలను పులివెందులలోని పాత ఎమ్మెల్యే ఆఫీస్ వద్ద నిర్వహించగా, ముఖ్యఅతిథిగా తొండూరు మండలం వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్‌మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి జన్మదిన సందర్భంగా పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కోడి రమణలు ఏర్పాటు చేసిన భారీ కేకును వైయస్ మదన్మోహన్ రెడ్డి , మున్సిపల్ ఇంచార్జ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పౌరపాలక కౌన్సిలర్లు కోడి రమణ పార్నపల్లి కిషోర్ లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న ,శ్యామల, కాంతమ్మ వైయస్సార్ సిపి నాయకుల ఆధ్వర్యంలో ముందుగా వైయస్ అభిషేక రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి అశ్రునివాళి అర్పించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి, అభిషేక్ రెడ్డి జన్మదిన పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ సౌమ్యుడు, మృదుస్వభావి, అందరివాడు, సేవాతత్పరుడు, ప్రముఖ యువవైద్యుడు, వైయవైయ. కుటుంబంలో ఆణిముత్యం డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి మననుండి దూరమై తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లిన తరుణంలో, ఆయన జన్మదిన సందర్భంగా ఆయన పవిత్రఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... స్వర్గంలో ఉన్న సన్నీ ఆత్మకు జన్మదిన శుభాకాంక్షల తెలిపారు. కార్యక్రమంలో కో ఆప్షన్ చంద్రమౌళి, సమీముల్లా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, వాల్మీకి నాయకులు నారాయణ స్వామి, జిల్లా కార్యదర్శులు కోళ్ల భాస్కర్, నూరుల్లా,కనక, బాల అశ్వర్త రెడ్డి, శ్రీరామ్, రమేష్,రాజేష్, మోటా, బ్యాటరీ ప్రసాద్, సుభాష్, నట్టు శేఖర్, శేఖర్ నాయుడు, రవి, పద్మనాభరెడ్డి, వీరారెడ్డి, సోఫాల వీరా, సంపత్,కొండయ్య, కుళ్లాయప్ప, పవన్, నర్సారెడ్డి, శ్రీరాములు, పద్మనాభ రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల వైఎస్ఆర్సిపి యువ నాయకులు వైయస్ అభిషేక్ రెడ్డి 38వ జయంతి వేడు కలు ఆర్ తుమ్మలపల్లె గ్రామంలో పులి వెందుల మండల ఉపాధ్యక్షులు కోరా విశ్వ నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ అధ్యక్షులు ఎద్దుల మారుతీ మోహన్ రెడ్డి, ఎద్దుల అర్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైయస్ అభిషేక్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవే లక్ష్యంగా ప్రజల అభివృద్ధి దేంగా ప్రజల గుండెల్లో నిలిచి పోయిన మహా యువ నాయకులు వైయస్ అభిషేక్ రెడ్డి అన్నారు. ఆయన లేని లోటు ఈరోజు తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి భార్గవ్ రెడ్డి జగదీష్ రంగా అనిల్ తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజన్ సర్కార్లో రోజుకు ఒక డబల్ మర్డర్ జరుగుతోంది

### పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి

పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ కర్నూలు జిల్లా గుంతకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణను దారుణంగా హత్య చేయడం దారుణం అని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చిప్పగిరి లక్ష్మీనారాయణ ప్రయాణిస్తున్న కారును టిప్పర్ తో ఢీ కొట్ట దారుణంగా హతమార్చడం హేయమైన చర్య ఇది పిరికి పందుల దశ్చర్యలకు పరాకాష్ట అన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయా లని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు డబల్ ఇంజన్ సర్కార్




ప్రభుత్వంలోరోజు కొక డబుల్ మర్డర్ జరుగుతుందని రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయి అన్నారు

# అమరులైన పర్యాటకులకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ, నివాళులు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిగిన మరణ హోమానికి నిరసనగా పోరమామిళ్ల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జమ్ము కాశ్మీర్‌లోని పహల్గంలో ఉగ్రమూకలు అమాయకులైన 28 మంది పర్యాటకులపై దాడి చేయడం అమానుషం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై కఠినంగా వ్యవహరించా లన్నారు. ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, మాజీ సైనికులు, జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఆర్యవైశ్య సంఘాలు, అంగన్వాడి సిబ్బంది, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పూలే అవార్డ్ అందుకున్న నారాయణ రెడ్డి






కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం కలసపాడుకు చెందిన యోగా టీచర్ నారాయణరెడ్డికి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నందుకు ఆదివారం రోజు వైజంక్షన్ ఆనం ప్రేమ్ కుమార్ రెడ్డి ఫంక్షన్ హాల్ రాజమహేంద్రవరం నందు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజినీ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మహాత్మా జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అనంతరం బియస్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజికంగా ప్రకృతికి అనుగుణంగా మానవాలికి ఉప యోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఈరోజు గొప్ప మహాను భావుని పేరు మీద అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉంద న్నారు అవార్డ్ అందించిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ సరోజినమ్మకి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అవార్డ్ అందుకున్నందుకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ యజమానులు పాల్గొని అవార్డ్స్ అందుకోవడం జరిగిందన్నారు.

# మోడంపల్లెలో పెద్దమ్మ తల్లి చల్ల మహోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని మోడంపల్లెలో ఆదివారం అమ్మవారి చల్ల మహో త్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మోడంపల్లెలో వున్న పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మోడం పల్లె వాస్తవ్యులు తప్పెట్లతో రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద వున్న టీచర్స్ కాలనీకి చల్లను తీసి కొని వెళ్లి అక్కడి ప్రజలకు పంపిణీ చేశారు. కాగా వచ్చే ఆదివారం దేవర మహోత్సవం నిర్వహిస్తున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.



# సౌకర్యాల క్రాంతి లేని శాంతి నగర్

## నివాసాల నడుమ మురుగు దుర్గంధం





కడప రూరల్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని శాంతినగర్ సౌకర్యాల క్రాంతి లేక వెలవెలబోతుంది. వీధులన్నీ మట్టి, రాళ్లు లేచి, గుంతలు ఏర్పడి నడవడా నికి అసౌకర్యంగా మారి, గ్రామీణ ప్రాంతాల్లో పొలం బాటలే మేలు అన్నట్లు అధ్వానంగా మారాయి. ఇప్పటికీ సిసి రోడ్లకు, మురుగు కాలువల ఏర్పాటు కాక పోవడంతో అసౌక ర్యాలకు గురవుతున్నా మని, అనారోగ్యాలకు గురైతే, ఆటోలు నివాసాల వద్దకు వచ్చే పరి స్థితి లేదని వాపోతున్నారు. మురుగు కాలు వలు ఏర్పాటు కాక, ప్రధాన మురుగు కాలువ ఏర్పాటు కోసం తవ్వి వదిలేసిన, మట్టి కాలువ లో చేరడంతో మురుగు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. మండు వేసవిలో దోమలు చాటలతో పోసినట్లు ఉన్నాయని, జ్వరాల బారిన పడిన దోమల నియంత్రణకు చర్యలు చేపట్టడం లేదని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. దోమల వల్ల జ్వరాలు వస్తే, వరుస క్రమంలో అందరూ మంచాలు ఎక్ కాల్చి వస్తుందని, ఆరోగ్యాలు బాగు చేసుకు నేందుకు వేల రూపాయలు ఆసుపత్రు లకు ఖర్చు చేయక తప్పదని,ఇలా ఉంటే రోగాలు రావా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికీ వీధి కొల్లాయిల వద్ద నీటి కోసం నిరీక్షించాల్సి వస్తుందని, పట్టించుకునే వారే లేరని పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్లు, మురుగు కాలువలు ఏర్పాటుకు చర్యలు చేపట్టింప చేయాలని స్వాగత ప్రజలు కోరుతున్నారు.

# చల్లని మజ్జిగ పంపిణీ



పులివెందుల రురల్ మేజర్ న్యూస్ కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ రెడ్డి 38వ జయంతి వేడుకల కార్యక్రమంలో భాగంగా దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు కోల ప్రసాద్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న బస్సు షెల్టర్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా వైయస్ అభిషేక్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి లేని లోటు తీరనిలోటు అన్నారు. ప్రజాసేయస్య ధ్యేయంగా ముందుకు వెళ్లిన నాయకుడు వైఎస్ అభిషేక్ రెడ్డి అన్నారు. గత ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎనలేని కృషి చేశారన్నారు. అయినా మన మధ్యలో లేకున్నా ఆయన జ్ఞాపకాలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు డాన్స్ మాస్టర్ మనీ ప్రకాష్, తరుణ్, రవి, విజయ్ కుమార్ రాజేష్, కోలా యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 139వ మేడేని జయప్రదం చేయండి



వేంపల్లె, మేజర్ న్యూస్: ప్రతి కార్మికుడు 139వ మేడేని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక భవన నిర్మాణ కార్యాలయంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను బానిసలు చేసే చట్టాలను చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. మే 1వ తేదీన జరగబోయే 139వ మేడే కార్యక్రమంలో కార్మికులందరూ భాగస్వామిలై మన ఐక్యతను పాలక పక్షాలకు తెలిసేలా కదలి రావాలని చెప్పారు. కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్డీఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్లకు అనుకూలమైన నల్ల చట్టాలను రూపొం దించినట్లు చెప్పారు. అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి ప్రాణాలు అర్పించి సాధిం చుకున్న అనేక చట్టాలను కుదించి వేయడం జరిగిందని చెప్పారు. నిరంకుశ ప్రభుత్వ విధానా లను ప్రతి ఒక్క ఉద్యోగ, ఉపాధ్యాయుడు, కార్మికుడు వ్యతిరేకించాలని కోరారు. మేడే కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మన ఐక్యతను ప్రభుత్వాలకు తెలిసేలా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చల్లా బాలాజీ, ఎస్ దస్తగిరి, బుజ్జి, బాబు, పెయింటర్ బాబు, కిట్టయ్య, ఆదినారాయణ బాబా, మాధవరెడ్డి, రవి, రామయ్య పాల్గొన్నారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు

## వైఎస్ఆర్ సీపీ నాయకులు



లింగాల మేజర్ న్యూస్ వైఎస్సార్సీపీ యువ నాయకులు డా. వైఎస్ అభిషేక్ రెడ్డి జయంతి సందర్భంగా ఇప్పట్ల దగ్గర ఉన్న లీలావతి వృద్ధాశ్రమం లో వైఎస్ఆర్సీపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇరిగిరెడ్డి వీరా రెడ్డి , వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు వైయస్ అభినవ్ రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరూ చిన్నప్ప గారు పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ ఆయన మన మధ్య లేకున్నా ఎంతో మందికి ఆయన వైద్య సేవలు అందించి రాజ కీయంగా వైఎస్ఆర్సిపిలో కీలక నాయకుడిగా వ్యవహరించారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు మనందరి మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నూర్‌భాష సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్,మాజీ కౌన్సిలర్ నూరుల్లా, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, కో ఆప్షన్ మెంబర్ షమీముల్లా,వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్, వైసీపీ నాయకులు ఈశ్వరయ్య, చలపతి, రఫీ, హర్షద్, చంద్ర, భాష, పక్రుదిన్ తదితరులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివంగత వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు

## వేంపల్లిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

వేంపల్లె, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం మాజీ ఇంచార్జ్ డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు వేంపల్లిలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ శరణాలయంలో వృద్ధులకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. అనారోగ్యం కారణంగా ఇటీవల కాలంలో మృతి చెందిన వైఎస్ అభిషేక్ రెడ్డిని స్మరించుకుంటూ ఆయన జ్ఞాపకార్థం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అభిమానులు అనాథ వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తలు, ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పోలీసుల వినూత్న ప్రచారం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పట్టణంలో దొంగతనాల నివారణకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఎస్ఐ కొండారెడ్డిల ఆధ్వర్యంలో వారి సిబ్బంది ఆదివారం వినూత్న ప్రచారం చేశారు. వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పలు వీధులలో మైకు ద్వారా పలు సూచనలు చేశారు. అను మానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టే బుల్ దుర్గమోహన్ రెడ్డి, ఓబులయ్య పాల్గొన్నారు

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

## ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల. శివ నారాయణ డిమాండ్



జమ్మలమడుగు మేజర్ న్యూస్: డిప్యూటీ స్పీకర్ రఘురాం కృష్ణంరాజు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రావు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరణాల. శివ నారాయణ పేర్కొన్నారు.ఆదివారం నాడు జమ్మలమడుగులో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ నిరుపేదల ఇళ్లను కూల్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే రఘురామ కృష్ణం రాజు అనుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.నిరుపేదలు కేవలం రెండు సెంట్లు స్థలాన్ని ఆక్రమించి ఇళ్లను నిర్మించుకుంటుంటే అదేదో మహా పాపం అన్నట్లు వాటిని కూలదోస్తున్నాడని, కానీ బడాబాబులు ఎకరాలలో స్థలాలను ఆక్రమించుకున్నా పట్టించుకోవట్లే దన్నారు.ఉండి గణపవరం రహదారి లోని రొయ్యవలపు కేంద్రం వద్ద పంట బోదెను పూడ్చి పెద్దపెద్ద నిర్మాణాలు చేసినప్పటికీ వాటిని పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.పది ఎకరాల తూము సమీపంలో బడాబాబులు స్థలాలను ఆక్రమించుకుని షెడ్లు వేశారని, దమ్ముంటే వాటిని పడగొట్ట గలరా అని సవాల్ విసిరారు.సిపిఎం పార్టీ కేవలం ప్రజా పక్షాన మాత్రమే పోరాడుతుందని,ప్రజలకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా నిలదీయగల పార్టీ అని ఆయన గుర్తు చేశారు. పాలకోడేరులో భూస్వాముల అధీనంలో ఉన్న భూములను వదిలేసి నిరుపేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గమన్నారు. రఘురామ కృష్ణం రాజు దుర్మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి నిరుపేదలకు న్యాయం చేసేందుకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పై రఘురామ కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని మూర్ఖత్వానికి నిదర్శనమని, వెంటనే శ్రీనివాస రావుకు రఘురామ కృష్ణంరాజు క్షమాపణలు చెప్పి ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ స్పీకర్‌గా ఉండి బెదిరిస్తే భయపడే వ్యక్తులు సిపిఎంలో ఉండరని ఈ విషయాన్ని ఆయన గమనంలో వుంచు కోవాలన్నారు. తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులకు కరాటే కలర్ బెల్ట్ టెస్ట్ పోటీలు

## యువ మార్షల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శ్రీ రామ హాల్ రోడ్, స్వామి వివేకానంద స్కూల్ సమీపంలో ఆదివారం యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు మాస్టార్ గంగాధర్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు కరాటే కలర్ బెల్ట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ గంగాధర్ మాట్లాడుతూ కరాటే వలన ఆత్మరక్షణ, శారీరక ధృఢతం పిల్లలలో పెంపొదించడానికి దోహద పడుతుంది అన్నారు. నేటి సమాజంలో అమ్మాయి లపై స్త్రీలపై జరుగుతున్న దాడుల దృష్టిలో పెట్టు కొని వారికి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కర్ర సాము నాంచాకు సెల్ఫ్ డిఫెన్స్ వాటిపై వేసవి శిక్షణ శిబిరం కూడా ప్రారంభమ య్యాయి అన్నారు. ఆసక్తిగల తల్లిదండ్రులు వారి పిల్లలను యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో చేర్పించాలని ఆయన కోరారు.

# ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ ఇంటర్ విద్యార్థులు ఎంపిక

## ప్రిన్సిపాల్ జి వినోద్ కుమార్



కమలాపురం మేజర్ న్యూస్ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ బాలి కలు బాలుర విభాగంలో ఎనిమిది మంది ఇంటర్ విద్యార్థులు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్బాల్ పోటీల కోసం యోగి వేమన యూని వర్సిటీ తరపున టీంను వివిధ కళాశాల విద్యార్థులకు ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. ఇందులో కమలాపురంలోని సి ఎస్ ఎస్ ఆర్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ పీజీ కళాశాల (స్వ) లోని సలావుద్దీన్, చిన్నికృష్ణ, శేషాద్రి, సోయల్, షాబుద్దీన్, రుచిత, ఆలియా సుల్తానా, శ్రీ సైదాలు ఈనెల 30వ తేదీ నుండి 8వ తేదీ వరకు నెల్లూరులో జరగబోయే ఆల్ ఇండియా పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వినోద్ కుమార్, కళాశాల చైర్మన్,సి వి రాజగోపాలరెడ్డి విద్యార్థులను మరియు పిడి అద్భుత్ కుమార్ ను అభినందించారు.

# జిల్లా గ్రంథాలయ కేంద్రంలో నేటి నుంచి సమ్మర్ క్యాంప్

## సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

కడప సిటీ మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు ఆర్.సి. నెం: 06యఫ్2/2025 మేరకు ఈ వేసవి సెలవులలో నేటి నుంచి జూన్6వ తేది వరకు సమ్మర్ క్యాంపు కొండయపల్లె జిల్లా కేంద్ర గ్రంథాలయం కడప నందు నిర్వహించబడునని జిల్లా గ్రంధా లయ డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్ తెలిపారు. పిల్లలు ఎండలో తిరగ కుండా ఉండేందుకు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు మంది క్రమశిక్షణను అలవార్చుకోనేందుకు గాను "సమ్మర్ క్యాపు ఒక మంచి కార్యక్రమము"సమ్మర్ క్యాంప్ విధ్యార్థులకు వివిధ అంశాలలో అనగా/ బుక్ రీడింగ్/స్టోరిలిజనింగ్ / స్టోరీ టెల్లింగ్/ బుక్ రివ్యూ/స్పోకెన్ ఇంగ్లీష్/మ్యాథమ్యాటిక్స్/(మ్యాథ్స్) మొదలగు అంశాలలో ఉపాధ్యాయు ల చేత ఉచితముగా బోధించబడును (నేర్పించబడును) అట విడుపుగా క్యారమ్స్, జిరాఫీ చెస్ ఆడించ బడు ను. బుక్ రీడింగ్/స్టోరిలిజనింగ్ / స్టోరీ టెల్లింగ్ చేయడము వలన పిల్లలకు జ్ఞాన వికాసం కలుగుతుంది. జ్ఞాపక శక్తి (మెమొరీ) పెరుగు తుంది. బుక్ రీడింగ్ హాబిట్ ఎర్పడుతుంది పుస్తక పఠణము మీదా మంచి పట్టు సాదించవచ్చును చక్కని క్రమ శిక్షణ ఏర్పడుతుంది అనేక ప్రయోజనాలు కలుగుచున్నవి. విధ్యార్థులు జిల్లా కేంద్రగ్రంథాలయం కడప నిర్వహించే సమ్మర్ క్యాంప్ పాల్గొనవలసిన దిగా కోరడమైనది. జిల్లా కేంద్ర గ్రంథాలయం కడవ నందు సమ్మర్ క్యాంపు నిర్వహించ బడును. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# రోగులకు పండ్లు స్వీట్స్ పంపిణీ

## వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సాకం నీలవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సింహాద్రిపురం హాస్పిటల్ నందు కేక్ కట్ చేసి పేషెంట్లకు పండ్లు మరియు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ వైయస్ అభిషేక్ రెడ్డి మన మధ్య లేకున్నా ఎంతోమందికి ఆయన వైద్యంతో సేవలు అందించి రాజకీయంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలకపాత్ర పోషించి మనందరి మదిలో నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, ఎంపిటిసి జాఫర్, సచివాలయ కన్వీనర్ చెన్నకేశవరెడ్డి, నజీర్, షబ్బీర్, చంద్రహాస్ రెడ్డి, అఖిల్ రెడ్డి ముల్లా బిలాల్, అబ్దుల్ కలాం, గంగాధర పాల్గొన్నారు.

# మే డేను జయప్రదం చేయండి-ఏఐటీయూసీ




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలో జరగబోయే 139వ మే డే(మే ఒకటవ తేదీ) కార్యక్రమంలో కార్మికు లందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షులు పీరయ్య, మండల సహాయ కార్యదర్శి కేశవలు కార్యాలయంలో పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి కూటమి అయిన ఎన్ డి ఏ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మలుచుకుని కార్మికులు ప్రాణాలు అర్పించి సాధిం చుకున్న 44 చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాడటం సరైనది కాదన్నారు. ఈ చట్టాల కారణంగా కార్మికుల పని గంటలు పెరిగి,వారు ఇంతవరకు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం, కనీస వేతన చట్టాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఈ నిరంకుశ ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుడు వ్యతిరే కించాలని అన్నారు. అలాగే ఈ మే డే కార్యక్రమానికి ఆటో, హమాలి, తోపుడు బండ్లు, పంచాయతీ వర్కర్లు, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సివిల్ సప్లై హమాలీ, భవన నిర్మాణం, విద్యుత్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సుబ్బు, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభించిన సిఐ చల్లని దొర

పెండ్లిమర్రి మేజర్ న్యూస్. విపరీతమైన వేసవి తాపంతో ఇబ్బంది పడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లాలోని పలు మండలాలలో పోలీసు వారి తరపున కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెండ్లిమర్రి మండలం పోలీస్ స్టేషన్ ప్రక్కన రూరల్ సీఐ చల్లని దొర ""చలి వేంద్రన్ని""" ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బస్సుల కోసం ఎదురుచూస్తున్న కొద్దిమంది ప్రయాణికులు, గ్రామీణ ప్రాంతాల నుండి మండలానికి పలు పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన ఈ చల్లని నీరు త్రాగి ఉపశమనం పొందుతున్నారు.. అంతేకాక పోలీస్ శాఖ వారు చేసిన ఈ పనికి మెచ్చుకుంటూ కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# ఏనుగుల దాడి నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలి

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్: గత కొంత కాలంగా రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం ఎక్కువైందని , వీటి బారినుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడవుల్లో ఆహారం,నీటి కొరత కారణంగా,వివిధ ఏనుగుల గుంపుల మధ్య పోరాటం కారణంగా అడవుల నుండి ఏనుగులు సమీపంలోని గ్రామాల్లోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, కనిపించిన మనుష్యులను తొండం తో విసిరి వేసి చంపడం,లేదా కాళ్ళతో తొక్కి చంపడం చేస్తున్నాయ్. 18-1-2025న తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం,కందుల వారి పల్లి ఉప సర్పంచ్ ,టీడీపీ మండల నాయకుడు రమేష్ చౌదరిని ఏనుగులు కాళ్ళతో తొక్కి చంపాయి. 25-4-2025 న తిరుపతి జిల్లా చిన్న గొట్టిగల్లు మండలం, చిత్తే చర్ల పంచాయితీకి చెందిన 65 యేండ్ల రైతు సిద్ధయ్య మిరప పంటకు నీరు కట్టి వస్తుండగా ఆయనను తొక్కి చంపాయి. ఉమ్మడి చిత్తూర్ జిల్లాలోని కుప్పం, పలమనేరు, పుంగనూరు,చంద్రగిరి నియోజకవర్గాలలో, విజయనగరం జిల్లాలో, రాష్ట్రం లోని అనేక ప్రాంతాలలో ఏనుగుల దాడులు తరచుగా జరుగుచున్నాయ్. 2011 నుండి నేటివరకు ఒక్క ఉమ్మడి చిత్తూర్ జిల్లా లోనే ఏనుగుల దాడిలో 23 మంది చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. 233



ఎకరాలలో పంట నాశనమయింది. దాదాపు పహాల్గాం మృతుల సంఖ్యతో సమానంగా ఏనుగుల దాడిలో మృతుల సంఖ్య వుండడం శోచనీయం. ప్రజలకు కంటి మీద కునుకు లేదు.కర్నాటక రాష్ట్రం నుండి ఈ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా వుంది. ముఖ్య మంత్రి గారు పదేపదే స్వర్ణాంధ్ర,సంతోష ,ఆరోగ్య,సంపద ఆంధ్ర అంటూ డైలాగులు చెబుతున్నారు.అవి దేవుడెరుగు.ముందు సొంత జిల్లాలో, సొంత నియోజకవర్గం కుప్పం లో ఏనుగుల బెడద నుండి ప్రజలను, పంట పొలాలను కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**అరటి రైతులను ఆదుకోవాలి**

రాష్ట్రంలో 1,44,987 ఎకరాలలో రైతులు అరటి పంట వేశారు. ముఖ్యంగా కడప, అనంతపురం, నంద్యాల, తూర్పు గోదావరి, కోనసీమ, పార్వతీపురం జిల్లాలలో అరటి పంట వేశారు. ఎకరాకు దాదాపు రు 2 లక్షలు పెట్టుబడి అవుతుంది. ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తుంది. టన్నుకు రు 10 వేలు ధర పలికితే అసలు వస్తుంది.కానీ సింగపూర్, మలేషియా, ఇండోనేషియా తదితర దేశాలకు ఎగుమతి నిలిచిపోయిన కారణంగా ధర అమాంతం పడిపోయింది. టన్నుకు రు5 వేలకు కూడా కొనడం లేదు. రైతులకు ఎకరాకు లక్షా రూపాయలు నష్టం వస్తోంది.ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తులసి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**గోకులం బిల్లులు చెల్లించాలి**

రైతులు 10శాతం,ప్రభుత్వం 90శాతం భరించే విధంగా గోకులం,మినీ గోకులం షెడ్లు,రైతులు 30శాతం, ప్రభుత్వం 70 శాతం భరించే విధంగా గొర్రెల షెడ్లు ప్రభుత్వం మంజూరు చేసింది. రైతులు అధిక వడ్డీకి అప్పు తెచ్చి నిర్మించుకున్నారు. కానీ 4 నెలల నుంచీ ప్రభుత్వ సబ్సిడీ సొమ్ములు విడుదల కాలేదు. వడ్డీలు పెరిగిపోతున్నాయి. రు 150కోట్ల బకాయిలు వున్నాయి. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలు 150 కోట్ల రూపాయలు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# 29వ తేదీ శంకుస్థాపన మహోత్సవం

## ముఖ్య అతిథులుగా నారా లోకేష్

### ఆచార్య జి. పార్వతి వెల్లడి

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో నూతన అదనపు భవన నిర్మాణ శంకుస్థాపన మహోత్సవం ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. శంకుస్థాపకులుగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి, బి.సి. సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, జౌళి, వస్త్ర పరిశ్రమశాఖా మాత్యులు ఎస్.సవిత, ముఖ్య అతిథులుగా మానవ వనరుల అభి వృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్, ప్రభుత్వ విప్ జమ్మలమడుగు శాసనసభ్యులు చదిపి రాల ఆదినారాయణ రెడ్డి, ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యులు రెడ్డెప్పగారి మాధవిరెడ్డి, కడప మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు, గౌరవ అతిథులుగా కడప పార్లమెంటు సభ్యులు వై.యస్.అవినాష్ రెడ్డి, శాసన మండలి సభ్యులు ఎం.వి.రామచంద్రారెడ్డి, శాసనమండలి సభ్యులు సి.రామచంద్రయ్య, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కడప 21వ డివిజన్ కార్పొరేటర్ మోతుకూరి సుజాత సుబ్బరాయుడు, అధ్యక్షులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్‌చార్జ్), సి.పి. బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఛైర్మన్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు, ప్రత్యేక ఆహ్వానితులుగా వైయస్ఆర్ జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం చీఫ్ ప్యాట్రన్ డా. శ్రీధర్‌చెరుకూరి, ఎ.పి.ఇ. డబ్యు.ఐ.డి.సి.(విజయవాడ) ఎం.డి. సి.ఎన్. దీవన్ రెడ్డి, ఆత్మీయ అతిథులుగా యోగి వేమన విశ్వవిద్యాలయ కులసచివులు (ఇన్‌చార్జ్) ఆచార్య పుత్తా పద్మ, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు సలహామండలి సభ్యులతో పాటూ పాలక మండలి సభ్యులు పాల్గొంటారన్నారు.

# పేద ముస్లింల అభివృద్ధి, ముస్లిం మహిళల సాధికారత కోసం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు : బీజేపీ




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పేద ముస్లింల అభివృద్ధి, ముస్లిం మహిళల సాధికా రత కోసం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు అని బీజేపీ రాష్ట్ర మహిళామోర్చ కోశాధికారి సి.వి. జయలక్ష్మి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం నందు ఆదివారం వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టం మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రధాని ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కన్వీనర్ అరకటవేముల హరినారా యణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి, మిట్ట పార్థసారధి మాట్లాడారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి సంబం ధించి జిల్లా కన్వీనర్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ హిందుస్థాన్ అని పిలవబడే మనమందరం కూడా హిందువులం పురాతన కాలం నుంచి మన సంస్కృతి సంప్రదాయాలను మనం పాటిస్తున్నాం మన మధ్యలో చిచ్చు పెట్టడానికి పాకిస్తాన్ ఎంత ప్రయత్నించినా మన ఐకమత్యాన్ని ఎవరు చెడగొట్టలేరని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, పట్టణ బిజెపి కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ పట్టణ అధ్యక్షులు వంకధార నరేందర్ రావు ,పాలెం కిరణ్ కుమార్, సుధీర్ జిల్లా కార్యదర్శి అరకట వేముల పృథ్వినారాయణ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు ఏబీవీపీ ,విహెచ్పి, శివశక్తి మరియు మైనార్టీ విభాగాలన్నీ కూడా పాల్గొన్నారు.

# మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ 18 గంటలు 16 గంటలు పనులకు స్వస్తిపలికి ఎనిమిది గంటల పని దినాన్ని పోరాడి సాధించిన మే డే దినోత్సవాన్ని జయప్రదం చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. ఆదివారం తన రాష్ట్ర కార్యాలయం నందు ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్యతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ ఏదైనా పండగను ఏకకాలంలో నిర్వహిస్తున్నారు అంటే! అది ఒక మేడే మాత్రమేనని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులు మే డేని ఎంతో ఘనంగా నిర్వహిస్తారని మేడే దినోత్సవం ద్వారా కార్మికులకు సకల హక్కులు కల్పించబడ్డాయని ఎనిమిది గంటలు పనిచేస్తున్న వారందరి పండుగ అని ఆయన కొనియాడారు. అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం ఆనాడు ఎందరో త్యాగధనులు పోరాడి ప్రాణాలను సైతం అర్పించి భవిష్యత్‌తరాల వారికి 8 గంటల పని దినాన్ని అందించారని అయితే ప్రస్తుత పాలకులు దానిని తుంగలో తొక్కుతున్నారని కార్మికులను మళ్లీ మునుపటిలా 12 గంటలు 16 గంటలు వెట్టి చాకరి పనులు చేయించుకుని వాళ్ళు లక్షలను ఘటిస్తూ కార్మికుల రక్త మాంసాలను పిల్చుతున్నారని ఆయన ఆవేదన చెందారు

# ట్రిబుల్ ఐటీలో స్పోర్ట్స్ కోట విద్యార్థులకురిజర్వేషన్ కల్పించాలి

## రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఆర్ఎస్ఓ) డిమాండ్

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: కడప జిల్లా ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీలో స్పోర్ట్స్ కోటా విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2శాతం రిజర్వేషన్ కల్పించడం లేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ అడ్వాన్స్మెంట్ టూరిజం కల్చర్ క్రీడల శాఖ 9-8-2012 జీవో 74 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ శాఖలు విద్యాసంస్థలు, స్థానిక కార్పొరేషన్ బోర్డులు, గ్రంథాలయ సంస్థలు, మార్కెట్ కమిటీలు మరియు ఇతర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయబడిన అన్ని ప్రభుత్వ స్థాయిలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు 2శాతం స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ వుండగా రాయలసీమ వ్యాప్తంగా ఉన్న ఒకే ఒక్క ఇడుపుల పాయ ట్రిబుల్ ఐటీలో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 0.5 మాత్ర మే అమలవుతుందని వారు విమర్శించారు. రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్చార్జ్ రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ ట్రిబుల్ ఐటీ ప్రవేశాలకు ఈనెల 25న నోటిఫికేషన్ జారీ చేశా రన్నారు. అయితే పిహెచ్ సి, క్యాప్, ఎన్ సి సి, స్పోర్ట్స్, భారత్ స్కౌట్స్, సర్టిఫికెట్ వెరిఫికేషన్ మే 28 నుంచి 31 వరకు నూజివీడు ట్రిబుల్



ఐటీ లో వెరిఫికేషన్ అని చెప్పారు కానీ వీటిలో ఎవరికి ఎంత రిజర్వేషన్ వర్తిస్తుందని చెప్పడంలో రహస్యము ఏముందని ఎస్సీ బీసీ వారికి రిజర్వేషన్ వుందని తెలిపారు. స్పోర్ట్స్ కోట రిజర్వేషన్ ఎందుకు తెలియపరచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రిబుల్ ఐటీ లో స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2శాతం రిజర్వేషన్ కల్పించి వందకు రెండు సీట్లు అమలు అయ్యేవిధంగా చర్యలు తీసుకోకుండా 0.5 మాత్రమే అమలు చేస్తూ 200 కు ఒక సీటు ఇస్తూ స్పోర్ట్స్ కోట విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ మధ్యనే కూటమి రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల విద్యార్థులకు ఉద్యోగాలలో 3శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని ఉత్తర్వులు జారీ చేశారు అయితే ఉద్యోగాలలో మాత్రమే కాకుండా విద్యలో కూడా 3శాతం రిజర్వేషన్ కల్పించి క్రీడాకారులను మరింత అభివృద్ధి చేసే దిశగా పయనించాలని స్పోర్ట్స్ కోట విద్యార్థులకు 74 జీవో ప్రకారం 2శాతం రిజర్వేషన్ కల్పించని ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ కళాశాలపై చర్యలు తీసుకోని విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# నిస్సార్ భాషను సన్మానించిన వైఎస్‌ఆర్సిపి నేతలు



వేంపల్లె, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన షేక్ నిస్సార్ భాషను వైయస్సార్ సిపి నేతలు ఘనంగా సన్మానించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామకమైన నిస్సార్ భాషను ఆదివారం వేంపల్లిలో వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓ .రసూల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ నూరుల్లా, రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ సంఘం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వీరారెడ్డి, బీసీ నాయకులు ఈశ్వరయ్య లు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత ఆదేశాలు మేరకు తమ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబరు ముత్యాల. ఆంజనేయులు, షేక్ అలీమ్ భాష, రబ్బానీ భాష, నసీం భాష, అయూబ్, మాబు సాబ్ తదితరులు పాల్గొన్నారు.